**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

తేది.09.09.2018.

# <u>పత్రికా ఖండన</u>

టూ

ది ఎడిటర్,

సాక్షి దినపత్రిక.

ది.09.09.2018న మీ దిన పత్రిక విజయవాడ సిటీ ఎడిషన్‌లో ప్రచురించిన **పోలీసులపై టీడీపీ నేత దాడి? మంత్రి ఒత్తిడితో కేసు లేకుండా రాజీ, దాడి చేసిన వ్యక్తిని రాజమర్యాదలతో సాగనంపిన పోలీసులు, బాధతో మౌనం దాల్చిన గాయపడ్డ పోలీసులు** అని ప్రచురించిన వార్తను ఖండిస్తూ, అసలు ఇటువంటి సంఘటన జరుగకుండానే మీ పత్రికలో వార్తను ప్రచురించడం భావ్యం కాదని తెలియజేస్తున్నాము. ఇటువంటి వార్తలు ప్రచురించడం వలన అంకిత భావంతో విధులు నిర్వర్తిస్తున్న పోలీసు సిబ్బందిపై, అధికారులపై ప్రభావం చూపే ఆస్కారం ఉంటుందని గ్రహించాలి.

వాస్తవానికి పోలీసు విధి నిర్వహణలో భాగంగా ది.07.09.2018న రాత్రి 9.30 గంటల నుండి 11.30 గంటల వరకు ఎన్.టి.ఆర్. సర్కిల్ వద్ద ట్రాఫిక్ పోలీసులు డ్రంక్ & డ్రైవ్ తనిఖీలు నిర్వహించడం జరిగింది. ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఈ.బాలసౌరి ఆధ్వర్యంలో ఎస్.ఐ. జగనాధరెడ్డి మరియు ట్రాఫిక్ పోలీసు సిబ్బంది అక్కడ డ్రంక్ & డ్రైవ్ తనిఖీలు నిర్వహించి మధ్యం సేవించి వాహనాలు నడుపుతున్న వ్యక్తులపై 18 కేసులను చట్ట ప్రకారం నమోదు చేసి, మధ్యం సేవించి వాహనాలు నడుపడం వలన కలిగే అనార్ధాల గురించి వారికి వివరించడం జరిగింది. అదే సమయంలో కొంతమంది గుమికూడి ప్రతిసారి ఇదే ప్రదేశములో పోలీసులు డ్రంక్ & డ్రైవ్ తనఖీలు చేస్తున్నారనే విషయం మీద పోలీసులకు మరియు అక్కడ గుమిగూడిన వారి మధ్య వాగ్వివాదము జరిగింది. రక్షక్ వాహనం వారినందరిని అక్కడి నుంచి మందలించి పంపించివేయుటము జరిగినది. అంతేకాని పోలీసుల మీద దౌర్జన్యము మరియు దాడి చేయుట, ఆటంకము కలిగించుట లాంటి విషయము జరుగలేదు. పోలీసు వారు విధి నిర్వహణలో భాగంగా చేసిన ఈ తనిఖీలు అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా సజావుగా జరిగింది. అంతే తప్ప మీరు ప్రచురించనట్లు జరగలేదు.

అదనపు డిప్యూటీ పోలీస్ కమీషనర్
ట్రాఫిక్ డివిజన్
విజయవాడ సిటీ.